సుశర్మ। శేవకా! విరటునిగోగణం బేమూలనుండునో.
శేవ। చిత్తము చూచివచ్చెదను. (అని నిష్క్రమించును. మరలవచ్చి ప్రవేశించి)
శేవ। విరటుని గోధనంబావనంబున కీశాన్యమూలగా గనుపించు వని
మళ్ళలోనున్నది.
సుశర్మ। సత్య సేనా!

తే। విరటుఁడమ్మూలమునుపుర । నర్వురటుఁగూడ
యేనుబెబ్బులిలేళ్ళపై । కేగిజంపు
రీతివిక్రమలీలఁబ్ర । ఖ్యాతి మెఱయు
రణములోఖడ్గమునకున । ర్పణము చేతు॥

విక్రమ। తే। ఓత్రిగర్తాధిపతినాని । శాతబాణ
వర్షమునసవ్విరాటుని । వరకుమార
వర్గమునుబట్టిబోరిఁగొను । వాడనమగ
వర్గమడ్డమువచ్చిన । వగలఁజాల॥

సుశర్మ। సత్యసేనా! నీవీ శేవకుని వెంటగొనిపోయి గోపకులనెల్లరఁబట్టి
కొట్టి గోవులబట్టుము. విక్రమసేనా! నీవు దగు సేనలఁగూర్చుకొ
ని ముందునడువుము, నేనును వెనువెంటవచ్చెద.
సత్య। (విక్రమసేనుడు) అలాగేపోవుచున్నారము.

అందఱు నిష్క్రమించిరి.

ప్రథమాంకము సంపూర్ణము.

ద్వితీయాంకము ప్రారంభము.

విరటుడు, కంకభట్టు, శేవకుడు ప్రవేశము.

విరటు। కంకభట్టా! గోపాలునొకని గోవులసవత్సయుతముగా నేఁడు
దెమ్మని బంప నతఁడురాలేదు, కారణం బేమో తెలియదు.
కంక। (తలూచించి) రాజేంద్రా! ప్రొద్దుబోదువఱకు నన్నే గోవుల దో
డితెచ్చెదనని పోయినగోపాలుఁడు రాకుండుటయు జూడ విరోధులచే
వానికేమో హానిసంభవించి యుండునని తో

సత్వములనేలఁగూల్చె సత్యార్తితోడ।
విరటునకుఁదోడుబడనిదే వేళసుమ్ము॥
[అని లేవ గమకించును]

కం॥ బాబు బాబు, కొంచెమునిదానించు, ఇప్పుడేమి జరుగుచున్నదో.

వల॥ [పారజూచి]

మ॥ మనమత్స్యేశ్వరుండి పుస్యందనముపై మధ్యందినాదిత్యభా।
తినిజూడంగనుపట్టి కేలగదను దీపింపఁగాబట్టిగ్రి॥
త్కృనవైరింగదియంగదుంకిజడియం గోష్ఠీరథాశ్వాళినిం॥
పొనరంచంగరముందు బాహుబలద ర్పోత్సాహసంరంభుఁడై॥

కం॥ తర్వాత

వల॥ [చూచి] ఆ॥ వె॥ అసుశర్మవిరథుఁ డై భూమియందుఁవగా॥
దుమికిగదను కేల నమరిచికొని॥
విరటువిరావడఁగదియు వేళకుమదిరాను॥
నాదిసోదరులు సహాయులైరి॥

కం॥ అటుపిమ్మట

వల॥ (చూచి)

తే॥ అంతలోనఁద్రిగ ర్తభూ- కాంతునకును
యోధవీరులతిసంగరో- ద్యోగిమొప్పఁ
దోడుపడనొండొరులుదై- ర్య- ధుర్యులగుచుఁ
గదియరాసుంకులంబయ్యె- గంత భట్టు॥

మనరాజుగారు సుశర్మచేపిడుగులవంటి యడిదపుదెబ్బలుతిని మూర్ఛ పోయినట్లుగన్పట్టుచున్నాడు నేనిప్పుడుపోయిరాజుగారికిసహాయపడియెద

కం॥ బాబు బాబు నేనొక్కఁసంగతిఁదెల్పెద నవివెుద్దియన పాండవులిం దుదాగియుండిరను సంశయంబుచే ధృతరాష్ట్రునియనుమతిఁబడసి వారిఁగ నుగొనుతలంపుగల్గి గోగ్రహణనెపంబున నిత్రిగర్తేశ్వరుసింనుబంపియుం దునేమో యనినాకుశయుపాహాబోడమునది.

కేవలపోషించిచట- గీడ్పడఁజేసివధించమేలగుఁ
గావునవింకమీఁదనిది- గాదనిచెప్పఁదలంచినాడవే॥

విక్ర॥ చం॥ అవనిపనీకులోబడిన- యట్టివిరోధినిఁజంపఁబూనుటల్
శవమునుజంపుసట్లితని- సాగగసంపుట చావుకన్నవె
క్కువపనియట్లుసేయుటికి- క్రూరతనంబొగిఁజేసిరేని గౌ
రవముదొరంగుగాకసరి- రాజులుచుల్కఁగఁజూడరేమిమున్॥

సుశర్మ॥ అటులైననరే కొల్లవారిసతరువాత విరటునిపని యాలోచింతము (అని శేవకునిజూచి) శేవకా యీరాజాధమునియిచటవదరనీక యీడ్చుకొనిపోయి తగినపాశంబులతో బంధించియీరాత్రికి భద్రముగాఁగాపాచుండుడు.

శేవ॥ చిత్తము—[శేవకుఁడు విరాటుని నెట్టుకొని పోవుచున్నాడు]

సుశర్మ॥ చం॥ మనపనిదీరెపాండునికు - మారులఁగన్గొనిస్వామికార్యముఁ
ఘనముగఁదీర్చికీర్తినిచో- కాటముగాపహించుంతునా సుయో
ధనుఁడువిరాటుపట్టమున- దాగిరిపాండవులంచుదెల్పెఁగా
వునమనమింకఁజూడమును- ముంబడనుండరువారలిత్తఱిన్॥

పాండవులిందేగలరని సుయోధనుని వలెనికొల్లురూఢియయ్యె నంటినే నియోచించగా విరాటుఁడుమనకు చిక్కఁబడియుపాండవులదండ జూచుకొని బహుగాఁబ్రేలుచున్నవాఁడని దోచుచున్నది. (యోచించి) ఏమీ యీ కలకల భటులనక్షోభధ్వనులు వినబడుచున్నవి.

[తెరలో కలకల]

భటులు ॥ తే॥ ఎవ్వరోవీరవర్యులు- మువ్వురుమన
వీరయోధులపైఁబడి- విడిచిచెడఁగ
నస్త్రశస్త్రలచేవారి- కడ్డునడిన
వారిదహనంబుజేయుచు- న్నారలిపుడు॥

రాజేంద్రా కావలివారమగు మమ్ము బడఁగొట్టి విరటునిపట్టుకొని బంధనము లూడ్చుచున్నారు వేగముగావచ్చి మమ్మురక్షింపుడు

పోయినయంతమాత్రమునఁ బోవునె మృత్యువుకూడ మీవలెన్
బాయక బోరినన్ గెలువ వచ్చును సంశయమేలరండికన్॥

తంత్రీ॥ చం॥ పసరము తెల్లనీగతిని బన్నీలం బెట్టుచుఁ బోవుగానిఁయి
వ్వసుమతి మానవోత్తములు వార్యతశౌర్యము మానిభీరులై
పసగలసంగరంబున డిఁ ప్రాణముపై భ్రమఁ గల్గి పాఱఁ బో
వుసుడియశంబలంగిలియు బొందికిగా నిటు సేయఁ బాడియే

మీరు వీరభటులైన యవమానంబునఁ గోర్చి చావునకు జడిసి పాఱిపో య్యెదరా మీ కరంబులం గలవి కత్తులయ్యేనేని కదనంబునకు దిరుగరండి తెల్లమయ్యేనేని సంశయింపక పాఱిపొండి

సుశ॥ (మూర్ఛదేరి తనలో) హా దైవమా మత్స్యనాథుని సేనాసముద్రమును గడచి పంటలవాఁడను బిల్లకాలువకు జిక్కినట్లు జేసితివిగదా నిన్ను నమ్ముకొన్న వానికన్న ముదొంకునా ॥ ప్ర॥ నన్ను బట్టికట్టినవాఁడెవ్వఁడు

వల॥ విరటుని వంటలవాఁడనగు నేనే గట్టివేసితి బలమున్నదో ద్రెంచుకొనిపొమ్ము. (అని విరటుని దెసఁ జూచి)

తే॥ గీ॥ ఓవిరాటమహేశ్వర యుగ్రరిపులఁ
గెల్చితిమి మీరు సేనతో గృహము జేరు
డేము మనపశువుల వెంట నీద్విపాద
పశువు నచటికి బట్టుక వత్తుమయ్య॥

విర॥ ఆల్లాగే బోవయత్నించెదము.

వల॥ (సుశర్మ దెసఁ జూచి) సుశర్మా గర్వభంగమైనదా (అని చేయిబట్టుకొనును)

సుశ॥ దీనుండనై యుద్ధజయము దైవాధీనము నేను నీ బారిఁ బడితినని యింతలోనే నధికుఁడనని ప్రబ్రవీగకు ఇట్టి నడమంత్రపుసిరికింత గర్వమేల ఇల్లలికి ముగ్గు బెట్టగ నేపండుగగాదు. (అని చేయిని విదళించుచున్నాఁడు)

వల॥ సుశర్మా నీ విట్లు పెనుగులాడితి వేని తావుజేరునప్పటికిఁ బ్రాణవాయువులు తావు విడచునట్లు తెన్నుదును బుద్ధివంతుఁడవై వదరక ముందునడవుము

(కంక వలల దామగ్రంథి తంత్రీపాల సుశర్మలు ప్రవేశము.)

తదుపరి మీాదయు.

విర॥ సుశర్మా.

సీ॥ ఈకంకుభట్టుచే - నీరాజ్యవైభవం
బెల్లనాకులభించె - నల్లమలర
వంటలవానియ - వాహ్యపరాక్రమ
ప్రతతిచేమాటినాకు - బ్రతుకుగల్గె
గర్వాంధుడైనన్ను - గదసినరుగతులఁ
బట్టిదామగ్రంథి - ప్రాణమిచ్చె
నేపట్టుజూడఁదంత్రీ - పాలుఁడొక్కఁడై
గనుపట్టిమానంబు - గాచెనట్టి॥

తే॥గీ॥ పుణ్యమూర్తులకీమత్స్య • భూమిధనము
నస్మదీయశరీరంబు • నతిముదమునఁ
గానుకర్పింపఁగామది • దలఁచియున్న
వాఁడననునేఁడుఫలమేమి • నదరకుండు॥

కంకు॥ రాజేంద్రా మీారిమ్యేడమమ్మేకగొప్పగాఁ బొగడఁదగదు పు
త్రంబున కరిగినపిమ్మట మీాయిష్టానుసారంబుగా గౌరవింపవచ్చు.

కం॥ వినుమొక్కటి • చెప్పెదనో
మనుజేశ్వరయీాత్రిగర్త • మనుజేశ్వరుస్వం
దనగజతురగ • గానలతో
బనిపడివిడిపింపఁగాళు • భంబగుమనకున్॥

సుశర్మను విడిచిపుచ్చినపిమ్మట భవద్విజయఘోషంబిప్పరంబునందు చాటనియమింపుము.

విర॥ మహాప్రసాదము (సుశర్మనుజూచి) సుశర్మా యీాకంకునిదయారసంబుచే నిన్నువిడిపించదలంచితిమి (అనిబంధనములువిడిపించి) నీవు మాకు శరణుజొచ్చుటచే శత్రుత్వమునకు మాకుగామిత్రుండవైతివి మీాద నీపరాభవపరితాపము మరచినీపున్ను నీతమ్ముఁడుమొదలగు వారెల్లరును

మాగృహంబునకువిచ్చేసి తగుగౌరవంబుబొంది పోవలయునని ప్రార్థించుచున్నాఁడ.

సుశర్మ॥ రాజేంద్రా కదనమందు ఖడ్గంబుచేగాక నీయాదరంబుచే నాశిరచ్ఛేదనంబిపుడు నిజముగాచేసినట్లయినది మానవంతునకింత కన్నమరణమెక్కుడనున్నది.

విర॥ సుశర్మా నీవు పశ్చాత్తాపమందకుమని మిక్కిలిగాఁబ్రార్థించెద (అనికంకునిజూచి) కంకభట్టా యీరాత్రి మనసైన్యంబునిచ్చో నిద్రించునట్లునియమించి మనమునుగొంతసేపు విశ్రమింతము.

కంకు॥ రాజా మీయాజ్ఞప్రకారము జేసెద.

విర॥ వలలా దామగ్రంథీ తంత్రిపాలా నాకొఱకు మీరతి శ్రమజేసితిరి మీరుకొంచెము విశ్రమించుడు.

వల॥ మాశ్రమయొకలెక్కగాదు వచ్చినపనిముచ్చటగా నెఱవేరినది యేలినవారు విశ్రమింపవలయునని ప్రార్థించుచున్నారము.

(చారులుపురంబులో సాటించుట)

చారులు॥ ఓహోహో పౌరులారా మీరందఱువినందగు మనదొరగారి గడచిన రేయిదుర్యోధనప్రే[illegible] వచ్చిగోవులఁజూరబుచ్చినత్రిగర్తేశ్వరుండగు సుశర్మనుబట్టికట్టి అఱగొరగా మానప్రాణంబులుదీసిరోహోహో

దక్షిణగోగ్రహణము-సంపూర్ణము.

ద్వితీయాంకము-ముగిసెను.

గోపా॥ భీష్మద్రోణకృపాశ్వత్థామకర్ణ వికర్ణశకుని దుశ్శాసనాదిప్రముఖులఁ బెక్కండ్రఁ గూడికొని.

ఉత్తరుఁడు॥ మంత్రీ॥

తే॥ ఇప్పుడీగోపగాలుండు ♦ చెప్పినట్టి
మాటలెల్లను వింటివే ♦ మంత్రివర్య
యీక్షణంబున నాప్రతి ♦ పక్షబలము
చలము మాన్పఁదగ నైన ♦ సమరమందు॥

నేనుసంగరంబునకరుగఁ దలంచితిని నాకుదగినసారథినివిచారించుము.

మంత్రి॥ ఉత్తరకుమారా యీవచ్చినయోధాగ్రేసరు,లొక్కొక్కరొక్కొక్కలోకంబుజయింపఁ గలవార,లట్టిబలవిక్రములజయించుసామర్థ్యము నీకుగలదే విచారించుము.

ఉత్తరుఁడు॥ [చిఱునవ్వుతో]

తే॥ అమితబలవిక్రమోపేతుఁ ♦ డనఁగఁ బరఁగి
నట్టినాశౌర్య మెఱుఁగని ♦ యట్టిపల్కు-
లేల నేవిల్లుఁ బూనిన ♦ వేఁడు జగము
లెల్లఁ గడగడ వడఁకవే ♦ రొలమిదక్క॥

ఇదియటుండ.

సీ॥ దుర్యోధనుం డెంత - దుస్ససేనుం డెంత
గంగాతనూజుఁడు - నంగనెంత
గురుఁ డెంతసూరుఁడు - గురుసుతుండన నెంత
అల్లకృపాచార్యు - లనఁగ నెంత,
కర్ణుఁ డెంతో టివి - కర్ణుఁ డెంతటివాఁడు
శకుని బాహ్లీకాది - నికర మెంత
శరలాఘవంబున - నరునకు సముఁడని
సురలెల్లఁ దివినుండి - చూచి పొగడ॥

తే॥ వస్త్రదీయాఁ బ్రతతిచేతి ♦ పసులఁ బట్టి
గొట్టి ధరకర్పణము జేసి ♦ గోధనంబు
మగుడ మరలించుకొని వత్తు ♦ దగిన రీతి
రథము నడుపంగ నాకు సా ♦ రథిని దెమ్ము॥

మం॥ విచారించి వచ్చెద.

[అని నిష్క్రమించును]

ఉత్తరుడు॥ (తనలో) ఉత్తమ క్షత్రియ కులమందు జన్మించి యుత్తరుఁడను నామాంకంబుచే నుత్తమ భంబు పోల్కి మత్తాట్టహాసంబుగాఁ జాటోటి మేటి మగఁడుండ నిక్కౌరవ బృందంబెల్ల సిగ్గులేక యేమొగముతో నిందు వచ్చిరో యిప్పుడే వారి బలపరాక్రమములు గనుగొందును.

[మంత్రి ప్రవేశించి]

మంత్రి॥ ఉత్తరకుమారా యిప్పురిలోఁగల రథికసారథులెల్లరు విరటభూపాలు వెంట సమరంబున కరిగిరట యిప్పుడెచ్చట బరికించినను తగు సారథి దొరకుట దుర్లభంబుగానున్నది.

ఉత్తరుడు॥

ఉ॥ సారథి లేకయుండుటెటు ♦ సంగర మెట్లొనరింతు నయ్యయో
భ్రాతరను దా కిరీటిపతు ♦ లేకను వీరులఁ గ్రుళ్ళడంచు బల్
శౌరతయుఁ బరాక్రమును ♦ శౌర్యము లెక్కను పట్టినాఁ డ్రౌలా
వైరుల చేతఁ జిక్కె మది ♦ స్వాంతముఁ దలఁచి నిందనొందితిన్॥

మంత్రి॥ ఎట్లయినను నొక్క సారథిని జూచెదము.

మంత్రి॥ చిత్తము [అని సేవకుని బిలుచి] సేవకా మా సమస్త పురంబెల్ల గలయఁ బరికించి యెక్కడనైన నొక్క సూతుని దోడ్కొని రమ్ము.

సేవ॥ యయ్యా చిత్తము. [నిష్క్రమించును]

[సైరంధ్రి నర్తనశాలకు ప్రవేశము]

సై॥ ఆ॥ కురుబలంబు వచ్చి గోవులఁ ♦ దోలుక
పోవుచుండ వినియు ♦ నా విరాట

నన్నుద్ధరింపుము. పాయకుంటుకన్న ప్రాణములులేపియును సాధ్విత. నీతో యుంగవా.

బృహ॥ అవును ఎఱిగిననేమి

తే॥ పసులఁదెచ్చెదమని పల్కి - బరవసముగ
మేటిలాగున రథమెక్కి - చాటుబట్టి
శంఖనాదంబులును వైరి - సమితిగాంచి
బెగ్గడిలనేల సత్కీర్తి - బెందువడగ॥

నీవకౌరవసేన యుగ్గలికకు బెగ్గిలి పరుగిడదలంచినట్లున పశుధనంబును సంగ్రహించవచ్చిన పగవారందఱు పకపకనవ్వేరా

ఉత్తరుడు॥ (తనలో) అయ్యో నాకీగతి యేలరావలెను. (ప్రకాశముగా) బృహన్నలా

చ॥ వినుము సుశర్మసేనబల - విక్రమసంపదబెంపుమీరగో
ధనమునుబట్టి మత్స్యపతి - దర్పమెలర్పఁగ సైన్యసంఘముల్
గొనకొని వోడఁజేసికొని - క్రూరులఁదుళ్ళడగించఁజాలరేఁగా
వున మనమొంటివారిమయిఁ - బోవుటమేలగునే బృహన్నలా॥

సకులదయ్యామెఱుఁగుగాని నీపుణ్యము.రథమునిల్పుము. నన్నింకు కేడిపిం పవు. (క్రిందిచెముూరకుండి) నిన్నింత వేడుకొన్నను జాలిఁబడవేమి.

బృహన్న॥ ఉత్తరుఁడా. నేను నీకుసారథినై రథముసాగదోలుచుపుడు శుభాశుభములతిసంతసంబుగా నజ్జనును కెట్లు జయంబాపాదించితివో నీవే యియ్యుత్తరునకు జయంబొనగూర్చుమని యాశీర్వదించిరే ము తగుదుమని యరదంబును తిరుగ బుచిలోని కెట్లుతోలుకొని ము. శమా శాస్. నీబఁటుతనముదలంచ నాకేసిగ్గగుచున్నది. నీకెట్లు

త్తరుడు॥ అయ్యో కాంతామణులసంతోషముతో నా

కాలహరణము సేయక నతిగుబ్బుగా నరదంబును తిరుగవురికిమరల్చి నా ప్రాణంబులు నిల్పుము.

బృహ॥ నేనుపశుధనంబును సంగ్రహించక రధమును వెనుకకు మరల్పుటకల్ల

ఉత్తరుడు॥ అయ్యో తండ్రీ

తే॥ జాలమిచ్చోటజేసినక - జంపదలంచి
నాడవబ్బబ్బ నీకుమా - కూడుగుడ్డ
లింతజేసె నేడ్పించక - నిల్లుజేర్చు
కూలివాండింటిమగండయ్యో - గాలమేమి॥

బృహన్నలా తుదకు నన్వైరోధులచే జంపించందలంచి రధమును వెనుకకు మరల్పక సమరస్థలి సమీపమునకు దోలుకొని పోవుచుంటివే నేనే యునదేమిటి (దిశలుజూచి) యిదిగో నేనురధంబు డిగ్గిపోవుచున్నాను.

(అని రధమును దుమికిపోవును-)

బృ॥ ఉత్తరుడా. నిలు- నిలువుము.

(అని వెన్నంటిపరుగెత్తుచున్నాడు)

ఉత్తరుడు॥ నేనొకనిమిష మైనను నిల్చియుండలేను.

బృ॥ నిన్నొకయడుగైన కదలనిత్తునా. (అని పట్టుకొనును)

(ఉత్తరుడు దీనుండై) బృహన్నలా కౌరవసైన్యమందుంబుట్టిన వా ఘోషమురొంకల- ప్రతిధ్వని వినవినయుద్ధము జేయవచ్చియున్న నాకు చేతులు మొదలగు అవయవములు శిధిలమగుచున్నవి. నోరెండుచ ది. దేహమునందువణకును. రోమాంచములును గల్గుచున్నవి. నా నోండు పిల్లజారుచున్నది. నామనస్సున కేమియుం దోచక రధమునిి ల్పుటకు శక్తిలేనివాడనై యున్న నన్నుబట్టి యేలబాధించెదవు. న నువాలించి విడిచిపెట్టుము. నీకుపది వేలవందనములుగాని విడిచిపె

భీష్ముఁడు॥ (ప్రకాశముగా॥ యోధులారా.

కం॥ పగతులకిప్పుడు కొలఁదని
దిగులుచ్చియు ఎటకువచ్చి - తిమిభుజబలము
త్వరగఁతితగతి సెలవుటకిది
తగుసమయము వచ్చె వెలువఁ - దగదరితతికిన్॥

ఇదియుఁగుండ

సీ॥ చుక్కలగమిఁ తేని - జోదుమూసెను గాక
నక్కలు గూసెను - నాల్గుదిశల
దమయంత దుర్గ్యముల్ - తగిలి వేగుగ మ్రోసె
మ్రొగ్గెనుమిన్నకి - నిగ్గజంబు
లగ్గలంబుగ దురం - గావలిఁ కన్నీరు
వదలుచున్న విధ్వజా - వళిచలించె
నాయుధంబులు గద్ద - మైనల్లు గింపించె
ధైర్యశౌర్యంబులు - దరిగిపోయె॥

తే॥ దిక్కులను ధూమమొసఁగెసం - దిగ్ధముగను
పుట్టదగనట్టి యుత్పాత - ములుజనించెఁ
గానవోపిన చుంతగాఁ - గాచికొనుడు
వెలఁపడెండక పసులను - బెదరనీక॥

అఁకలిగొన్న సింగమేనుంగుపైకి దుంకురీతి భీకరాకృతితో బాకారితనూజుఁడు మనపైకి బవరమునకు వచ్చుచున్నాఁడు. బాగాపరికించండి

ద్రో॥ (చూచి) కర్ణాఘాటాత్మురీతి నరుఁడెంచు నరునిజయించి గోవులఁదోలుకొనిపోవుట కలవిగాదని దోఁచుచున్నది.

కర్ణు॥ (కోపముతో)

ఉ॥ పాండవపక్షపాతివయి - వందివిధంబున వైరినెంచెగా
ధండనమునునున్నపుడే - శౌండమధ్యము నెంతవాఁడునా

దండిబలంబు ఫల్గుణుని - దాడికినోడు నటంచు మీరలి
ట్లుండిరిగాని సుంతభయ - ముండను నాకతనిం జయించగన్॥

మేలు మేలు. దుర్యోధనచక్రవర్తి కర్తవ్యంబుగల్గు నట్లయ్యెజూకొనుంబో గడుటచాలింపుము. ఈనమ్ము వాడేయజాలనుండు న్యూనేని యస్మదీయవిశిఖపాతచలిత చిత్తునిగాఁజేసి మనయోధుల కెల్లగను నేత్రోత్సవంబుగావించెద. నా ప్రతిజ్ఞజూడు.

ద్రోణు॥ సరిసరి బాగుగానున్నది నీవు పరాక్రమహీనుండవని యెవ్వానిరి నీవెఱుంగుము దుర్యోధనా, మనసేనాసమూహమునం దపరిమితముగా నపశకునంబులు గనుపట్టుచున్నవి, పరికించగా మనకీసంగర జయంబు లభించుట దుర్భరంబని స్పష్టపడినది.

అశ్వ॥ నిజముగా నట్లనేయున్నది.

దుర్యో॥ కోపంబుతో) ద్రోణాదులారా! మనుష్యునకు రోషమైనను రాజ్యాభిలాషయైనుండవలెఁగాని వందిజనము రీతిబగతుని యిట్లొకపెద్దగాఁజేసి పొగడుట మీవొంట్లకు మేరగాదు.

చ॥ కడుభయమందిమీరు వెను - కంజెరలాడుచు యుద్ధమందరిన్
జెడబడఁగొట్టి గాండివము - చెండికపిధ్వజముట్రెంచియా
తోడుకులమంగఁబోలుకొని - దోవాద మొప్పఁగ వాస్తిపత్తనం
బునకు గనినంతసంబునను - హొన్నతిఁజేరెద నీబలంబుతోన్॥

ఇతరులెవ్వరైన నిదివిని నవ్వుదురను లజ్జలేక విజయుని వంది విధంబుగాఁ బొగడుచు మదీయసైనికులఁ దిరస్కరింపుచుంటిరి మీరు బ్రాహ్మణోత్తములగుటచే బ్రాహ్మణుల యిండ్లలో నుచితాలాపంబు లాడుచు బ్రాహ్మణార్థములు చేయుటెరుంగుదురుగాని సంగ్రామమున గలతెఱంగెఱుంగరు ఐనను. మీరుగురువులుపూజార్హులగుటచే మమ్ము మీరుతిరస్కరించినను మిమ్ము మేము తిరస్కరింపలేక నూరకుంటిమి.

ద్రోణు॥ అశ్వత్థామ యీదుర్యోధనుని వాక్యంబులు వింటివా.

అశ్వ॥ (కోపంబుతో)

ఉ॥ గోపకుమారులంబోదిని - గోవులఁబట్టిన యంతచేతనే
ప్రాపుకు జేరెదోఁదగిన - పౌరుషముంగనుగొందు మింకఁనీ
వీపాలిమేరబాటగల - వేసరుబారిని బడ్డమీఁద నీ
యేపుదొరంగునింత - దుడుకేలసుయోధన ముందుజూదుమా॥

రణరంగంబున విరోధులఁజయించి సాంమ్రాజ్యంబు గైకొన్నపరాక్రమవంతుండైన నింతగా ప్రేలఁజాలడు మాయాద్యూతంబున పాండవుల నోడించి వారిరాజ్యం బపహరించి ద్రౌపదిని సభలో మానభంగము గావించినను ధర్మజాం కుశనిహాతిచే సమయభంగంబగునని సంశయించి పాండవులింతదనుక నూరకుండిరిఁ యిప్పటికమ్మచ్చరంబు దీర్చుకొన వివ్వచ్చుఁడేతెంచుచున్నవాడు.

సీ॥ దుర్మదత్వంబుచే - ద్రోణునిదూలఁగా
వచ్చు నర్జునుగెల్వ - వశమెనీకు
ప్రియశిష్యుబలమెల్లఁ - దీర్చెనగురునకు
దప్పగుననిమదిఁ - దగిలెనీకు
సిగ్గుమాలి రణంబు - జేసిన ద్రోణుండు
సేయఁదొడంగునేఁ - జేయనీకు
నింతకుమూలమై - యేతెంచుశకుని స
హాయమహా యుద్ధంబు - నందునీకు॥

తే॥ గానయివిమాయపాచిక - ల్గావుగెల్వ
నరునిబాణంబులనిమడి - నాటిమేను
ఇచటనిల్వక నెచ్చోటి - కేనియేఁగ
దలఁచియుండిన మాకింక - దర్పమేల॥

దుర్యోధనా ప్రళయకాలరుద్రునినైనను, బడబాలనంబునైనను నిల్పఁదర మగుఁగాని నరుని శరపరంపరలునిల్ప నీదరమా యయ్యర్జనుండు మ.

మహో॥ సంగరము సేయదలంచుట సంతోషమేగదా.

(పిమ్మట అర్జునుడు ధనుష్టంకారము జేసి)

అర్జు॥ ఉ॥ ధీరతఁబట్టి మీతలలఁ - దీసెద సైనికులార గోవులన్
మేరగు నీపురంబు పొలి - మేరను దాటఁగనీయ మీరకూ
పారములోన దాగినను - భంబున కేగిన నాగలోకమున్
జేరినఁ బోవనీ చురణ - సీమను నిల్వను బీరమున్ డిసన్

(ఉత్తరునిజూచి) ఉత్తరుఁడా యిదియే పెద్దమొన, యిందు కురురాజు గనుపించడు; యీమొనకు దాపల భాగముగా మనరధము సాగదోలుము.

(పరిజూచి)

(భీష్మద్రోణకృపాచార్యులకు నమస్కారబాణంబులు వేయుచున్నాఁడు)

ఉత్తరుఁడా భీష్మద్రోణ కృపాచార్యులకు పాదకర్ణాంతములు సోఁకి సోకములుగా, నమస్కారకుశల ప్రశ్నంబుకొరకు నాటిపి బాణములు వేసితి నిక మనరధము పరసైన్యంబునకు కుడిప్రక్కగా గోవులున్నవైపునకు నడపింపుము.

ఉత్తరుఁడు॥ అట్లేనడిపించెదను.

భీష్ము॥ ద్రోణాచార్య. నీకును. నాకును కృపునకును కుశలప్రశ్నంబులుగా సోఁకిసోకకుండా రెండేసిబాణములు వేసి ఇతరులకు దుర్నిరీక్ష్యుండై కదుపులఁ గదియవచ్చెడి యర్జునుని జూడుము.

ఆ॥ అమితబలుని సజ్జ - నావనప్రియునరి
ధ్వాంతబంధుప్ర - భాకరాంర
కాలమునకుఁగనుల గంటిమి వెనుకగా
వచ్చిరధముదోలఁగఁ - బుచ్చిపోయె॥

విచారించగా నర్జునుండిట్లనఁ గలయంజూచి కౌరవేంద్రునియి చటగానక నతఁడు గోవులయునను తలంపుతో మనలనతిక్రమించి పోవుచున్నాఁడు. ఇంతశక్తియుక్తిగల నరుండెక్కరు విభునిముట్టనేని మ

(అశ్వత్థామ శరంబుల నడుమనే హరించి)

అర్జు॥ మత్తే॥ ఇదిగో వైరము దీర్పఁ గోరెదలంచితే-నీ పట్టునం జేవలం
గదియం గొట్టితి దారుణాస్త్రములయు-గ్రవ్రాతముం సూతునిన్
జడియన్నొంచితి దీవ్రబాణసమితిన్-చాపంబుఁ గాఁ జేసితిన్
గరసంబందున నిల్చిపోర జయముం-దప్పవు ద్రోణాత్మజా॥

(అని కొన్ని బాణములు గుప్పి ఉత్తరుని జూచి)

అర్జు॥ తే॥ వికటభూపాలతనయుఁడా-గురునిసుతుని
దైనతూణీరములు తేఁయ-బాణములుగ
నగ్ర్యకీర్తని విడిచిన స్యందనంబు
పరకృపాచార్యుపైకి వే-బరపుమింక॥

(తెరలో)

కృపుండు చూచి)

కం॥ సూతా ఘనసుగుణాకర
నేతా మనస్యందనంబు-నీ పికట్లన్
ఖ్యాతిగ నద్భుతరథమున
కాంతతముగఁ గదియఁ దోలు-మా నుస్థిరతన్!

సూతు॥ చిత్తము. (అని రథమును దోలుచున్నాడు)

కృపా॥ శా॥ ఓహో వచ్చితివర్జునా నిలుమిఁకా-యుద్ధస్థలిం గల్గుమా
వ్యూహం బెల్ల విచిత్రమందశరముల్-పుంఖానుపుంఖంబుగా
బాహాటోప మొలర్పఁ బూని ధరణీ-పాలుండు హర్షించను
త్సాహస్ఫూర్తి నినుం జయించి విజయో-త్సాహంబు లార్జించెద
ఇదిగో నాకరలాఘవంబు జూడుము.

అర్జు॥ కృపాచార్యా గురుశితశరపరంపర లెడ తెరపి లేక గుప్పుచుంటి
ని తప్పించుకొని పోము

కృపా॥ కవ్వడీ నీశరజాలంబుల మధ్యనే మాయంబు జేసితి నిదియటుం
డ రవిగ్రహంబును నిగ్రహింపదలఁచెడు రాహుగ్రహంబు చాడ్పున వచ్చు

జిచ్చఱపిడుగుల కైవడి నవిశిఖములు కొన్ని ప్రయోగించుచున్నాఁడ నవి తప్పుకొంటివేని నీ గొప్పదనంబు చెప్పనలవిగాదు.

అర్జు॥ మదీయ కరలాఘవంబు జూడుము.

(అనిశరములచే విరథునిగాఁ గొట్టుచున్నాఁడు)

తే॥ కృపుని హయములను నొగలను- కేతుసూతు
గార్ముకంబుల ద్రుంచి నా- కౌటముగను
గఱకుటమ్ముల నతనివ- క్షస్థలంబు
నాటనేసితి నేను పి- రాటుతనము॥

ఉత్తరుఁడా కృపుండు విరథుఁడై గురుపుత్త్రుని రథాంగ మెక్కుచున్నాఁడు చూడు మితని నతిక్రమించి మానస్యందనంబా శంతనుపుత్త్రుని రథాంగంబు గదియ నడిపింపుము.

ఉత్తరుఁడు॥ ఆలాగే నడిపెదను

(అస్త్రము చూపి)

కం॥ శంకరుని గెల్చినాఁడని
జంకక నాతోఁ బోరఁ- జాలుదువే యీ
వంకర చేష్టలు మానుము
కొంకక దెబ్బోరి గెల్వఁ- గురువరమునకా॥

అర్జు॥ నాయసమపరాక్రమ ప్రకారంబ ప్పెప్పుడు వినియుంటివిగాని క నులఁ గనియుండ లేదుగావున నిప్పుడు లోకంబులు బాగుగ నెఱుంగునట్లుగ నుత్తి నాయుల్లాసంబుచే నుల్లసిల్లఁ జేయుదును.

అర్జు॥ పరశురామునిచే మునుపు దక్షిణమిచ్చిన యపరిమిత బలవిక్రములగు మీతోఁ సంగరంబు జేయుటకే నెంతవాఁడను ననుఁ దప్పు గాలంబునకు మదీయ కాస్త్ర విద్యాకౌశలంబు విమర్శింపనిశ్చయింపఁ జేసితిరి యిప్పుడు మీయిష్టముగఁ దొలుఁగుడు యుద్ధము సేయఁ గడంగుదము.

భీష్మ॥ అట్లుపైన గానిమ్ము.

అర్జు॥ గాంగేయా బంగరుకొమ్ముల బొగడంచు సాయకంబులు వచ్చుచున్నవి.

దుర్యో॥ తే॥ నీవు కులహీనుఁడవు గాన నేను సభను
గిట్టిగా ద్రౌపదిని బట్టి కట్టుపుట్ట
ములను విడిపించ దలఁచినోఁడ మొనకత్తెఁ
జూచుచున్నాఁడ వౌరండఁగోచఁ గేమి॥

అర్జు॥ రంకువు గనుక నే ఘోషయాత్రయందు జిత్రసేనాదిగంధర్వులకు నిన్ను నీకళత్రంబును నిజనాయకులతో సహా పట్టుబడఁజేసిన సమయంబున గంధర్వులనోడించి నిన్ను విడిపించి పుచ్చినది మఱచితివా మత్ప్రజాబలంబెల్ల నెఱింగియుండియు నేమియు నెఱుంగనివానివలె సంభాషించుచున్న నీకు ఘనమౌ యీప్రశ్నలకు లేల నానారసంబులచే నొక్కటిగాంబులో నిన్ను నీరసంబుచే నడఁచెదను.

దుర్యో॥ అర్జునా నేనస్త్రశస్త్రాలనిర్గతించజాలిన సాధనంబులు ప్రయోగించుచున్నాఁడ నని వారింపుకొని ప్రాణములు నిల్పుకొనుము.

అర్జు॥ కురుకులహీనా నీశరపరంపరల నెల్లఁ దుత్తుమురాడితి నిక నాశరలాఘవంబు గన్గొనుము.

(అని బాణములచేఁ గొట్టఁగా దుర్యోధనుఁడు పారిపోవును.)

అర్జు॥ వెంటబడి నిలు నిలువరా దుర్యోధనా నైచులకు జడిసి శిబోఁటి పోటులు ఎటుకపోప క్షత్రియకులగురునామగాంచినవ్వారా పాఱిపోకుఁ పాఱిపోకు ఇదిగాకి.

సీ॥ పురవీథులను మత్తకరిసెక్కి పెంపెక్కి
తిరిగినట్టుండెనా కురుసార్వ
భౌమ సంఘటితమైన సామ్రాజ్యభూషలఁ గ్రాలి
కొల్వున్నటుండెనా కురుకులతిలక

కస్తూరిచందనాగరులనింపగుసొంపు
గలిగినట్లుండెనా క్షౌరవేళ
మనసుకుందగిలిన మగువలతోఁబొందు
సలిపినట్లుండెనా శౌర్యహీన॥

ఆ॥ వె॥ క్షత్రియుండవు పాఱ జనదు నీకంతె నే
బిన్నవాఁడనైన భీతిలేక
దురముసేయుకొల్వ దరిగ్గ నజూడక
పందరీతిఁ బారనీఁదగాదు॥

నీవుపోరాటమందు వైరులధాటికోర్వలేక పాఱిపోయి ఏమిసుఖ మనుభవించెదవు నాకీయు బాంరాజ్యాలలచే ప్రధనమందు ప్రాణములు కోయిలివేసి స్వర్గభోగమనుభవింపవచ్చునే నిలు నిలావరాదుర్యోధనా.

(తెరలో)

దుర్యో॥ (భయముతో)

తే॥ అక్కటా యోధులరుమీరు లంపాతిబలులు
గల్గియుండినఫలమేమి కన్పడెడి
గొప్పతూపులఁగనిపోవ గుప్పకొనుచు
వచ్చుచున్నాడు వెన్నంటి పరుగువిడుచు॥

యోధులారా నన్నురక్షించుకొనుట కిష్టపడరాదేమి.

కర్ణుడు॥ (చూచి) భీష్మద్రోణాదియోధులారా.

ఆ॥ వె॥ మదగజంబువెంట గదుము సింహమువలె
గురువరేణ్యుఁడన్నుఁ గొనినరుండు
వెన్నుదగిలివచ్చె విభుఁడు చిక్కెనమున
యత్నమెల్లవిఫలమాగునిజంబు॥

మనమింక నిల్చుట మంచిది కాదొక వేళ
నిలువ మనసున్నఁ జింతింపు మేని
విజయుండు అతని వెనకను పితృస్వామి ద్రోణుఁ డటు
మనలఁ బ్రాణాహుతి ఘనత సేయు॥

తే॥ గాసియొనర్చె విదురుడు కౌరవేంద్ర
యుద్ధమిక మానుము సమరేచ్ఛ తీర్చ కాల
తో విరాటపురమునకు బోవు మనము
మగుడఁగ జయము గైకొనుట దగవు సుమ్ము॥

దుర్యోధనా మనమిత్తరిఁ జేరితో నిల్చుట బాగు నామాట వినుము.

దుర్యో॥ గురువు విదురు మనకేమి కాలము మేలు కాఁగ నేయాగు నిక హస్తి-
పురమునకు బోదమా పదండి. (అందరు నిష్క్రమించిరి)

[ అర్జునుడు ఉత్తరుడు ప్రవేశము ]

అర్జు॥ (దుర్యోధనుఁ జూచి)

తే॥ కురుకుల శ్రేష్ఠ నీ దర్పము నీ చేత
కొనుమ నీ గర్వము గొని గెలిచి నెల్ల
పంకములఁ దరి జనుల నిండి మునుగుట
నిత్య మానసమున గని నియమము లేని॥

కం॥ ఓ సాహసు దుర్యోధన
నా హేతువు గాని సమ్మతి తృప్తి పరిచి
సాహసమున గర్వించి
ప్రాపహముతో గోమున్మరాజ్య పురమునకున్॥

శ్రీ విరాటనగర మంచిబుద్ధిగల్గి మనము సేనను విడిచిన ఆచార్యులారా

మీకు నమస్కారంబులు నేనుపోయివచ్చెద ననుగ్రహముంచుడు.

(ఉత్తరుని జూచి) ఉత్తరకుమారా కురుబలంబెల్ల బీనుంగు పెంటగాం జేసితివి రాజు మొదలగు పెద్దవారల చీరలు విడిచితివి మనపశుధనంబును మరల్చితివి. మీ తల్లిదండ్రులాదిగాంగల బంధువులెల్లను నీరాక కనుంగొను చూచుచుందురు గావున మనసైన్యంబు వేగంబుగా పురమార్గముదెస నడిపింపుము.

ఉత్తరుడు॥ అలాగే నడిపించెదను.

అర్జు॥ తే॥ ఉత్తరకుమారరయుచ్చాగ నా గోత్రములను
సమరమున గెల్చి శత్రుల- సంగ్రహించి
కొల్లసొమ్ముల బలమెల్ల- నియ్యకొంచు
మరియు యుద్ధంబునుం బంపు సం- ప్రాప్తమతిని॥

మాయంతట మేము బయలుపడునంతకు మున్నె నీవు బయలు వెల్వడవలదు.

ఉత్తరుడు॥ నీవలెనే నమ్మునప్పుడే గురునిగ నెంచి నరదియానందము మీరేనాటికి బయలు పడుటకు నిష్టపడకుందురో తెలియంగలను.

అర్జు॥ తే॥ ఎల్లి మూండవ దినమున మే- మెల్లరమును
పుత్రయుతముగ నిజవేష- మారుధరించి
విరటుని కొలువున యుండుదు- మేనవచ్చి
బయలుపడి పొడగాంచి నీ- విందు మసలుము॥

ఉత్తరుడు॥ పరమానంద కందళితాంతరంగుడనైతిం.

అర్జు॥ సీ॥ విరటకుమార- కపిధ్వజదేవర
త్త కట్టుమారాయను- ధనుములను

(లేఖార్థవాహకుడు ప్రవేశము)

సుగు॥ తే॥ వాహకా యిప్పుడీవుప- స్థాన్యపురము
జొచ్చి యాంధర్మసూనుని- జూచి మొక్కి-
లేఖ నాతనికొసఁగి కే- ళీగతులను
రమ్మ వేడుకబొమ్మర- యమ్మమీర॥

ఇదిగో లేఖ. [అని చేతికిచ్చును]

శేవ॥ నాను శలవొసంగితి రేని పోయివచ్చెద.

సుగు॥ మంచిది. (ధర్మరాజురంగము శేవకుడు ప్రవేశము)

శేవ॥ ధర్మరాజా వందనములు.

ధర్మ॥ శుభమగుగాక.

శేవ॥ పాండవాగ్రజా మత్స్యభూమండలేశ్వరుం డొక లేఖను మీకిమ్మని యిచ్చిబంపినారు.

ధర్మ॥ ఏదీ.

శేవ॥ ఇదిగో (అని చేతికిచ్చును)

ధర్మ॥ ఝాది కృష్ణబలరామసాత్యకి సాంబప్రద్యుమ్నకుమారాది యదుకులోత్తములారా ద్రుపదకాశిరాజాది బంధురాజప్రకరంబులారా యీ లేఖఁగలసంగతులు మీకెల్లరకు విన్నవించెదను.

సీప సీసం— [శ్రీమన్మహారాజశేఖరుఁడన్న పద్యము చదువుచున్నాడు]
కృష్ణ॥ మేమపరిమితానంద కందళితాంతరగులమైతిమి(యోచించి)ధర్మ
సుహూర్తం బాపన్నంబై వచ్చుచున్నది మనము బంధుమిత్రపరివా
విర॥ సీ॥ గ్రా మత్స్యపురము ప్రవేశించుటమంచిది యిక ప్రయాణభేరీ వే

